## మరింతగా ప్రజల ఆదరాభిమానాలు అందుకోవాలి



నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ సంబరాల్లో మంత్రి డాక్టర్ స్వామి

కేకు కట్ చేసి యాజమాన్యం, సిబ్బందికి శుభాకాంక్షలు

3 లో...

18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

మంగళవారం 22 అక్టోబరు 2024

పేజీలు 8

## పోలీసు అమరవీరుల

# త్యాగాలు చిరస్మరణీయం

### ఘనంగా 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'

### నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల కృషి విలువైనది: ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'స్మృతి పెరేడ్' నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ముఖ్య అతిథిగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి పుష్పగుచ్ఛాలను ఉంచి నివాళులర్పించారు. అడ్మిన్ ఆర్.ఐ షేక్ మౌలుద్దీన్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ ముఖ్యఅతిథులకు గౌరవ వందనం సమర్పించి పోలీస్ వాయిద్యాలతో 'స్మృతి పెరేడ్'ను నిర్వహించారు. అమరవీరుల వివరాలతో ఉన్న 'షహీద్ పుస్తక్ టోలి'ని ఆర్.ఎస్.ఐ ఎన్.గోపిధీరేచల్ ముఖ్యఅతిథికి అందించారు. జిల్లా ఎస్పీ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్‌లు పోలీసు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగధనులందరికీ పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. ధైర్య సాహసాలతో ప్రజాసేవ చేస్తూ అసాంఘిక శక్తులతో పోరాడుతూనే అసువులు బాసిన పోలీసు వీరులను స్మరించుకుంటూ





మిగతా 3లో





## దేశ భద్రత, ప్రజా రక్షణలో

# పోలీసుల సేవలు, త్యాగాలు మరువలేనివి

### నిత్య స్ఫూర్తిదాయకం: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### పోలీసులకు అన్ని విధాలుగా అండ: మంత్రి స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఒంగోలు జిల్లా పోలీసు కార్యాలయంలో స్థూపం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయులు, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి ఏ.భారతి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, 3వ అదనపు జడ్జి డి.రాములు, 7వ అదనపు జడ్జి రాజావెంకటాద్రి, 8వ అదనపు జడ్జి డి.అమన్‌రాజా, డిఎల్ఎస్ఏ జడ్జి శ్యామ్‌బాబు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర 20 సూత్రాలు ప్రోగ్రాం ఛైర్మన్ లంకా దినకర్, పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పెరేడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి స్వామి చెప్పారు. దేశ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసేలా పోలీసులను వెన్నుతట్టి ప్రోత్సహించి ఈ విధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా నమస్కరించారు. వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా

మిగతా 3లో

# రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ

### పరిశ్రమదారులకు అనువుగా టైలర్ మేడ్ పాలసీ రూపకల్పన

### 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలదే కీలకపాత్ర

### ఐసిఈఏ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కేవలం ఇతర రాష్ట్రాలతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా తాము పోటీపడుతున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఐసిఈఏ చైర్మన్ పంకజ్ మహీంద్ర అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చడానికి చేపడుతున్న చర్యలు, రాష్ట్రంలో నెలకొన్న అనుకూలతలపై పరిశ్రమదారులకు మంత్రి లోకేష్ విశదీకరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ



దేశంలో పేరెన్నిగన్న పరిశ్రమదారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశామని, తరచూ వారితో సమావేశమై పరిశ్రమదారులకు ఎదురయ్యే విధానపరమైన సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించడంలో ఐటి, ఎలక్ట్రానిక్ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమదారుల కోసం టైలర్ మేడ్ పాలసీలను రూపొందిస్తామని అన్నారు.

**ఏపిలో ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాల అమలు**

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలోనే అత్యంత సులభతరమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోంది. అన్నిరకాల పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాం. 4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు

మిగతా 3లో



## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి: కలెక్టర్ అన్సారియా

అంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో అంటువ్యాధులు ప్రబల కుండా క్షేత్రస్థాయిలో వివిధ శాఖలు సమన్వయంతో సమగ్ర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం మండల స్థాయి అధికారులతో ఆమె కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాల దృష్ట్యా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు క్లోరినేషన్, నాణ్యత పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నీళ్ల ట్యాంకులను శుభ్రపరచాలని స్పష్టం చేశారు. టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలు రాకుండా దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. దోమల లార్వాను నిర్మూలించడానికి ఆయిల్ బాల్స్ వినియోగించాలని, ఫాగింగ్ కూడా

మిగతా 3లో

## ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: సంయుక్త కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు కలెక్టరేట్ కు చేరుకుని వినతి పత్రాల ద్వారా సమస్యలు విన్నవించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే ఆయన పరిష్కరించారు. తన పరిధిలో లేని వాటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. పాత గుంటూరు జిల్లాలో గ్రాడ్యూయేట్ ఎన్నికలు ఉన్నందున ఓటర్ల నమోదు ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నగదు బహుమతి పంపిణీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, ఉప కలెక్టర్ లక్ష్మీ కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామంలో పంట కోత ప్రయోగాలు



నగరం, మేజర్‌న్యూస్: వరి పంట కోత ప్రయోగంపై మండల స్థాయి విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు నిర్వహించారు. సోమవారం స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో రమేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో 4 పంట కోత ప్రయోగాలు చేయాలని నిర్ణయించామన్నారు. ర్యాండమ్ ద్వారా సర్వే నంబర్లు ఎంపికచేసి దిగుబడి అంచనా వేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఎంపిఇఓలు పాల్గొన్నారు.

## రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతు సమస్యలు పరిష్కారం



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహించి పరిష్కరిస్తామని మండల తహశీల్దారు నాంచారయ్య అన్నారు. సోమవారం మండల తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన పెద్దవరం గ్రామ సచివాలయంలో ఈ నెల 22వ తేదీ, నగరం గ్రామ సచివాలయంలో 24వ తేదీ, పమిడిమర్రు గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద 26వ తేదీ, పూడివాడ గ్రామ సచివాలయం వద్ద 29వ తేదీల్లో సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతులు తమ భూముల విస్తీర్ణంలో తేడాఉన్నా, జాయింట్ ఎల్పీఎంలో ఖాతా వ్యత్యాసమున్నా, మ్యుటేషన్లు తదితర అంశాలపై ఎలాంటి సమస్యలున్నా అర్జీల రూపంలో అందజేయాలని కోరారు.

## మిర్చి పంట నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలి

సంతమాగులూరు,మేజర్‌న్యూస్: మండలంలో గత పది రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా మండలంలోని మిర్చి మరియు ఇతర మెట్టపై వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఈ క్రాప్ నమోదు చేసి రైతులకు నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుచున్నారు. మిర్చి అధికంగా పండిస్తున్నారని అకాల వర్షాలతో మిర్చి పొలంలో నీళ్ల నిలబడి పంటలు పాడైపోతున్నాయని కాలేషా వలి వాపోయారు.

# రైతులు మినీ గోకులం నిర్మాణం తప్పనిసరిగా చేసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు మినీ గోకులం నిర్మాణం తప్పనిసరిగా చెయ్యాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. సోమవారం రేపల్లె నియోజకవర్గం లోని మినీ గోకులములు మంజూరు అయ్యిన రైతులందరికి రేపల్లె మార్కెట్ యార్డ్ నందు అవగాహన సదస్సును ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలు ప్రకారం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ. నాంచారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పాత షెడ్ లు చూయించి కొత్త షెడ్ లు నిర్మాణం చేయకుండా బిల్లు లు చేయించుకుందాం అనే అపోహలు రైతులు విడనాడాలని అలా నిర్మాణం జరగకుండా బిల్లు లు అవుతాయి అని ఎవరు చెప్పిన నమ్మవద్దు అని తెలిపారు.ఏ.పి.ఓ లకు కొలతలు ప్రకారం తప్పనిసరిగా షెడ్ నిర్మాణం ఉండేవిధంగా ఎక్కడ కూడా నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. డిసెంబర్ మొదటివారం లోపు నియోజకవర్గం లో మంజూరు అయ్యిన మినీగోకులం షెడ్ లు అన్ని పూర్తి చేసి, ఇంకా అర్హులైన రైతులు అందరికి మరిన్ని మినీ గోకులములు మంజూరు చేసుకునే దిశ గా అడుగులు వెయ్యాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో ఎక్కడ చూసిన 20-25 మినీ గోకులములు కనిపించే విధంగా,ప్రతి పాడి రైతుకు మినీ గోకులం వుండే విధంగా ఆలోచిస్తున్నట్టు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్. ప్రవీణ్ కుమార్, నిజాంపట్నం మండలం కూచినపూడి పశు వైద్యులు డాక్టర్ హేమ ప్రియా , నగరం మండలం పూడివాడ పశువైద్యులు డాక్టర్. కరీముల్లా,గుత్తా వారిపాలెం డాక్టర్. రోషన్ బేగ్ , పెదపల్లి గొల్లపాలెం డాక్టర్. జ్యోత్స్న పశువైద్య సిబ్బంది తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాత ఏడుకొండలు, నియోజకవర్గ పరిధిలోని ఉపాధి హామీ పథకం అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై నాకు నమ్మకం ఉంది



గిద్దలూరు, మేజర్‌న్యూస్:గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై నాకు నమ్మకం ఉంది,అందుకే నేను ఇక్కడే ప్రసవం అయ్యాను అని గిద్దలూరు కు చెందిన మహిళ ముత్యాల కృష్ణవేణి తెలిపారు.వివరాల్లోకి వెళితే గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్లో నివాసం ఉంటున్న ముత్యాల కృష్ణవేణి స్వతహాగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు.ఆమె భర్త కూడా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఆమె ప్రసవం కోసం తన పుట్టింటికి గిద్దలూరుకు వచ్చారు. గిద్దలూరులోని ప్రభుత్వ వైద్యశాల నూరు పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందని తెలిసి సుఖ ప్రసవం కోసం ఆమె గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రినే ఎంచుకున్నారు. ఈ ఆసుపత్రిలో అయితే గైనకాలజిస్ట్ పీడియాట్రిషన్, అనెస్తటిస్ట్, జనరల్ సర్జన్ ఫిజీషియన్ లాంటి నిపుణులందరూ ఒకే ఆసుపత్రిలో ఉంటారు కాబట్టి ఏదైనా ప్రమాదం ఏర్పడి నా సేవలందించడానికి అందరూ అందుబాటులో ఉంటారు కాబట్టి ప్రభుత్వాసుపత్రినే తాను సుఖ ప్రసవానికి ఎంచుకున్నట్టు తెలిపారు.ఆమె నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు ఆమెకు ఈనెల అక్టోబర్ 18 వ తేదీ సాధారణ సుఖ ప్రసవం చేశారు. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉండడంతో ఆమె చాలా సంతృప్తి చెంది డిశ్చార్జ్ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి నాలుగు కుర్చీలను బహూ కరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ జయమ్మ,డాక్టర్ ఉమాదేవి డాక్టర్ ఖాదరయ్య చిన్నపిల్లల వైద్య విభాగం డాక్టర్లు డాక్టర్ సుధాకర్ డాక్టర్ గౌసియా ప్రసూతి మరియు చిన్నపిల్లల వైద్య విభాగంలోని హెడ్ నర్స్ విజయ మరియు ఇతర నర్సింగ్ స్టాఫ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆదం మరియు ఆర్ ఎం ఓ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలోని నాణ్యమైన సేవలను అందిస్తున్నట్లు వాటిని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి: తాండ్ర




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని బాపట్ల జిల్లా మాజీ సైనిక్ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివ రావు అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ సైనికులతో కలిసి పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులు జోహార్లు అర్పించారు తాండ్ర. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ 1959 వ సంవత్సరంలో అక్టోబర్ 21 వ తేదీన చైనా బోర్డర్ లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు వీరుల గౌరవార్థం, దేశ వ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం కోసం జరుపు కొంటారు అని తెలియ జేశారు. బాపట్ల జిల్లాలో కూడా ఎస్పీ తుషార్ డూడి నేతృత్వంలో మరియు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమక్షంలో పోలీసు అమర వీరుల దినోత్సవం వేడుకలు జరుపుకోవడం సంతోష దాయకం అని ఎంపీటీసీ తాండ్ర తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, ఏమినేని సురేంద్ర, కొండమూది సుబ్బారావు, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, పి రాధా కృష్ణ మూర్తి, కె రాజేష్ నాయుడు, పసుపులేటి ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నకొత్తపల్లి, సమీపంలో నామ్ రహదారి పక్కన నిర్మించనున్న శ్రీభూ సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణపనులకు సోమవారం శంఖుస్థాపన చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రాంగణం వద్దకు వచ్చిన ఆమెకు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. 15అడుగుల లోతులో ఏర్పాటు చేసిన ప్రాంతంలో శంఖుస్థాపన ప్రదేశంలో నవరత్నాలు చల్లారు. అనంతరం యాగశాల వద్ద పూజల్లో పాల్గొన్నారు. ఆలయ నమూనాను పరిశీలించారు. వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేదిక వద్దకుఅర్చకులతో కలిసి వెళ్లిన ఆమె స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీఎమ్మెల్యే డాక్టర్ బాచి న చెంచుగరటయ్య ప్రత్యేక పూజలు చేశారు. శంఖు స్థాపన అనంతరం తిరుపతికి చెందిన ఋత్విక్ సత్యనా రాయణ బృందం అధ్వర్యంలో స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన శ్రీయాన్ చారి టబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో రూ. 25 కోట్ల అంచనా వ్యయ ంతో ఈ ఆలయం నిర్మించనున్నారు. రెండేళ్ల కాలప రిమితి లో ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్న ట్లు నిర్వాహకులు దేవినేని శ్రీకాంత్, తేలప్రోలు సుబ్బారావు, నూతి రామకృష్ణ వెల్లడించారు. అద్దంకి, గోవాడ, చిన్న కొత్తప ల్లి కొప్పెరపాడు, గొర్రెపాడు, కూకట్లపల్లి, వైదన, శింగర కొం డపాలెం, చక్రాయపాలెం, మైలవరం, వెంపరాల, ఉప్ప లపా డు, తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజ రయ్యారు.

## ఉపయోగంలోకి రైతు బజార్ దుకాణాలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం నందు గల రైతు బజార్ ను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి మార్కెటింగ్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. రమేష్ తో కలిసి పరిశీలించారు. నేడు ఉదయం రైతు బజార్ ప్రారంభోత్సవం నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లను గురించి ఇరువురు చర్చించారు. ఆయన వంట రెవిన్యూ ఆఫీసర్ షేక్ జబ్బార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంతమాగులూరు సర్కిల్ కార్యాలయంలో సిఐ కె వెంకటరావు ఎస్సై పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మానవ హారాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీసులు ఘనంగా నిర్వహించారు విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు ఎస్ఐ పట్టాభిరామయ్య లు ప్రసంగించారు.

## ఎమ్మెల్యేని కలిసిన డిప్యూటీ తహశీల్దార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నూతన డిప్యూటీ తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అత్తార్ నాయబ్ హుస్సేన్ సోమవారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల శాలువాతో సత్కరించడం జరిగింది. అర్ధవీడు మండల రెవిన్యూ కార్యాలయంలో ఆర్ఎస్టిటి గా పనిచేసి ప్రస్తుతం సాధారణ బదిలీలో భాగంగా గిద్దలూరు రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ తహశీల్దార్ నాయబ్ హుస్సేన్ మాట్లాడుతూ. ఎల్లవేళలా ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చడమే తమ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం నాయకులు వైపి రంగయ్య, వెంకటరామయ్య, వీఆర్వో నాగేంద్ర, కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి కంభం తెలుగుదేశం పార్టీ నాయకుడు దాదా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం






**మొదటి పేజీ తరువాయి** అతిథులు, సభికు లంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. "షహీద్ పుస్తక్ టోలి"లో వున్న అమరవీరుల పేర్లను అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ చదివి వినిపించారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 214 మంది తమ ప్రాణాలను కోల్పోయారని వారిలో ఇద్దరు మన రాష్ట్రంలో మృతి చెందారని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ 1959 అక్టోబరు 21న సిఆర్‌పిఎఫ్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం భారత్-చైనా సరిహద్దుల్లోని అక్సాయ్ చిన్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తుం డగా చైనా బలగాలు భారత దేశంలోని సియా చిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిం చడంతో వారికి దీటుగా ఎదురొడ్డి పోరాడినా రన్నారు. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు వీరమరణం పొందారు. వారి పోరాట పటిమ, త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో, ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో, నేరాలను నియం త్రించడంలో, శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖ విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. గత నెల కృష్ణానది వరద ఉధృతికి జిల్లాలోని లంక గ్రామాలు ముంపునకు గురైనప్పుడు ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో పోలీసులు విశేషంగా కృషి చేశారని కొనియా డారు. అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మరికొంత మంది పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణకై తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతూ వరద ముంపు గ్రామాలలో నాలుగు రోజుల పాటు ఉండి వరద ఉధృతి తగ్గిన తరువాత, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకుని అక్కడ నుంచి వచ్చారని తెలియజేశారు.

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లా డుతూ సమాజంలో ఉన్న ఒడిదుడు కులను తట్టుకుంటూ, అసమాన్య పరిస్థితులను సరిచేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అని చెప్పారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమన్నారు. ఎంతో అంకితభావంతో పనిచేసే పోలీసులు బాపట్ల జిల్లాలో ఉన్నారని తెలిపారు. బండ్లమోటులో రెవిడిచర్ల అనే పంచాయతీలో 2001లో ఎన్నికల బందోబస్తు కోసం వెళ్లి తిరిగివస్తూ నక్సల్స్ దాడిలో అశువులుబాసిన కానిస్టేబుళ్లు వై.మస్తాన్ బాబు, ఐ.వెంకటేశ్వర్లు, 2003లో దాచేపల్లిలో జరిగిన నక్సలైట్ల క్లైమోర్‌మైన్ పేల్చిన ఘటనలో అశువులుబాసిన కానిస్టేబుల్ పి.శ్రీనివాసరావు, చెరుకుపల్లి స్టేషన్‌పై నక్సల్స్ దాడి చేసిన ఘటనలో అశు వులు బాసిన కానిస్టేబుల్ డి.దేవ దానం కుటుంబ సభ్యులతో మాట్లాడి, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లపుడు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

అనంతరం ఎస్పీ, ఎమ్మెల్యేలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో పోలీసులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమరు లకు జోహార్లు అర్పిస్తూ బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి భావనారాయణస్వామి గుడి మీదుగా డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళి మానవహారంగా ఏర్పడి 'అమరవీరులకు జోహార్లు' అంటూ నినాదాలు చేశారు. అక్కడ నుండి గడియార స్థంభం సెంటర్, పాతబస్టాండ్ మీదుగా స్టేషన్‌కు చేరుకుని ర్యాలీ ముగించారు.

# దేశ భద్రత, ప్రజా రక్షణలో పోలీసుల సేవలు, త్యాగాలు మరువలేనివి






**మొదటి పేజీ తరువాయి** ఎల్లవేళలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధినిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటుందని చెప్పారు. మన దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారన్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు 1.కీర్తిశేషులు శ్రీ అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ, 2. లేళ్ళ శంకర్ జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 3. మోటా ఆంజనేయులు జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 4. కె.వి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 5. చప్పిడి వెంకటరత్నం ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్ 6. ఎస్కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్ 7. ఈ.పవన్ కుమార్ కానిస్టేబుల్‌లను త్యాగాలను ఎస్పీ కొనియాడారు.

**కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూత**

పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడి వారికి బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా పోలీసుశాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన ఎన్.నెమిలి రెడ్డి సతీమణి రాధ, జి.శివ ప్రసాద్ సతీమణి స్వర్ణకుమారి, షేక్ అబ్దుల్ రహీమ్ సతీమణి షాహినా, యస్.రవి సతీమణి మల్లేశ్వరి కుటుంబ సభ్యులకు లక్ష రూపా యల కార్పస్ ఫండ్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ప్రాణాలను కోల్పోయిన 216 మంది పోలీస్ బలగాల సిబ్బంది పేర్లను అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమరవీరుల ర్యాలీలో మంత్రి, జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఉప రవాణా శాఖ కమిషనర్ అర్.సుశీల, ఒంగోలు ఆర్డీఓ కె.లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, డాక్టర్లు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అనిల్‌రెడ్డి పార్థివదేహానికి ఘన నివాళులు

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ కలెక్టర్, వైకాపా నాయకులు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి పార్థివదేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రభుత్వ అధికారి, నాయకులు సోమవారం సందర్శించి పూలమాల లతో నివాళులర్పించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, కావలి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విజయ కుమార్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, జె.సి.ఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి, చాగొల్లు, భీమవరం వైకాపా నాయకులు లేళ్ళపల్లి చంద్రశేఖర్, మేడిద నాగేశ్వరరావు, చీమకుర్తి కృష్ణారెడ్డి, కోటు కోటిలింగం, దార్ల కోటేశ్వరరావు, ఫజిల్, ఖాదర్ భాషా, జనార్ధనరెడ్డి, సుధాకర్, బాలకోటయ్య, వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలసి వారి కుటుంబ పెద్దలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనం రాఘవరెడ్డికి, కుటుంబ సభ్యులను పరమర్శించి సానుభూతి తెలిపారు.



## ప్రజల ఆదరాభిమానాలు అందుకోవాలి

### నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ సంబరాల్లో మంత్రి డాక్టర్ స్వామి కేకు కట్ చేసి యాజమాన్యం, సిబ్బందికి శుభాకాంక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటిదినపత్రిక సూర్య 18వ వార్షికోత్సవ సంబరాలు ప్రకాశం జిల్లా బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. ఒంగోలులో జరిగిన ఈ వేడుకలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేక్‌ను కట్ చేసి యజమాన్యానికి రిపోర్టకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, అనునిత్యం సంచలన వార్తలు ప్రజలకు చేరవేస్తున్న 'సూర్య' పత్రిక భవిష్యత్తులో కూడా ఇంకా ప్రజల మన్ననలు అందుకుంటూ విజయవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి స్వామికి బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సురేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి** చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని స్పష్టం చేశారు. దోమకాటుకు గురికాకుండా తీసుకోవల సిన చర్యలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఫీవర్ సర్వే కూడా త్వరగా పూర్తిచేయాలని అధికా రులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీ.ఎం.హెచ్.ఓ. సురేష్ కుమార్, జెడ్పి సిఈఓ చిరంజీవి, డి.పి.ఓ. వెంకట నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ

**మొదటి పేజీ తరువాయి** నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకత్వంలో అభివృద్ధి దిశగా ఎపి వేగంగా ముందుకు సాగుతోంది. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతుల కోసం ఈడిబిని పునరుద్ధరిం చాం, సరైన ప్రాతిపాదనలతో వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలను అందించ డానికి సిద్ధంగా ఉన్నాం. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్ క్చర్ పవర్‌హౌస్‌గా మార్చడంపై దృష్టి సారించాం. ముఖ్యంగా విశాఖప ట్నాన్ని ఐటి పవర్ హౌస్‌గా, అంతర్జాతీయ ఎఐ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో ఉన్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఎఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ, డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

**తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం**

తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి పరిశ్రమదారులు సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ప్రపంచంలో పేరెన్నికగన్న డిక్సన్, డైకిన్, టిసిఎల్ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేశాయి. అనంతపురంలో కియా మోటార్స్ ఇప్పటికే పనిచేస్తోంది, అనంతపురం, కర్నూలు జిల్లాలను ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, ఈవి కీలక కేంద్రాలు ఏర్పాటు కాను న్నాయి. అమెరికాలో వాషింగ్టన్ మాదిరిగా ఎపి పరిపాలన కేంద్రం అమరా వతిని తీర్చిదిద్దడంపై మా ప్రభుత్వం దృష్టిసారించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పరిశ్రమదారులు మాట్లాడుతూ భారత్‌లో మొబైల్ తయారీ రంగ అభివృద్ధికి గల అవకాశాలు, అందులో పిఎల్ఐ పాత్రపై గణాంకాలతో వివరించారు. దేశవ్యాప్తంగా ఎసి తయారీ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటి అవసరం పెరుగుతోందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో మహిళా శ్రామికశక్తి పాత్ర, ప్రాథమిక సమస్యలను కూడా మంత్రికి తెలియ జేశారు. అన్నివిధాలా అనువైన వాతావరణంతో వ్యూహాత్మక పెట్టుబడి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఎపి అభివృద్ధికి మీ వంతు, సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## నకిలీ సర్టిఫికెట్‌పై కరెంట్ మీటర్ ఇచ్చిన అధికారిపై చర్యలు తీసుకోవాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రామ్‌నగర్‌కాలనీ నాలుగోలైన్, డోర్ నెంబర్ (15-128)లో నివసిస్తున్న పోపూరి రాధాకృష్ణ ఇంటిని (అసైన్మెంట్ నెంబర్ 5255) గద్దె రమేష్ తండ్రి మోషే అను అతను రాధాక్రిష్ణ ఇంటిని కొనుగోలు చేసేందుకు కొంత నగదు చెల్లించి, అగ్రిమెంట్ పత్రాలు వ్రాసి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేయలేదు. అయితే రమేష్ రాధాకృష్ణ ఇంటి పేరు మీద ఉన్న కరెంటు మీటర్ రద్దు చేయించి, అతను ఇంటి నెంబర్ (8-171/2, 8- 172/2) నకిలీ పత్రం సృష్టించి, ఇంటి పన్ను ఇతనే సొంతంగా రాసుకొని అసైన్మెంట్ నెంబర్ (6595) కరెంటు ఆన్లైన్లో మీటర్ నమోదు చేసి రాధాకృష్ణ పేరు మీద ఉన్న బకాయి మొత్తం కట్టినట్లుగా కరెంటు ఏఇకి అప్లికేషన్ ఇచ్చారని బాధితుడు వాపోతున్నాడు. ఇదంతా విద్యుత్ అధికారుల కనుసన్నల్లో ఈ తతంగం జరిగిందని రాధాకృష్ణ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేస్తే కోర్టులో ఉంది కదా అని దాటవేస్తున్నారు. ఫిర్యాదు పట్టించుకోవడంలేదని బాధితుడు తెలిపాడు. గ్రామపంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా ఇంటి పన్ను ఇవ్వలేదని ధ్రువీకరణ పత్రం ఇచ్చారని చెప్పారు. భయానా అగ్రిమెంటుపై రమేష్ కోర్టులో కేసు వేసి ఉండగా ఏమి ఆశించి, అధికారులు కరెంట్ మీటర్ ఇచ్చారో ఉన్నతాధికా రులు వివరణ ఇవ్వాలని రాధాకృష్ణ కోరుతున్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజాసేవ పరమావధిగా భావించి,మన శ్రేయస్సు కోసం రేయింబవళ్ళు కష్ట పడుతూ తమ ప్రాణాలను వదిలిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి వారిని స్మరించుకుంటూ ,నేటి సమాజంలో పోలీసులు శక్తి అజరామరం వారిని గౌరవించడం ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి వారి జ్ఞాపకంగా గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ అర్బన్ సి ఐ కె సురేష్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఒ బి సి ప్రధాన కార్యదర్శి బాదుల్ల,జిల్లా ఏస్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా ఒ బి సి కార్య వర్గ సభ్యులు వీర చక్రము, సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్,సీ నియర్ నాయకులు మారుతి ప్రసాద్,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,అసెంబ్లీ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,సురేష్ పాల్గొనడం జరిగింది.

## పంటల యాజమాన్యపద్ధతులపై రైతులకు అవగాహన



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రైతులు వ్యవసాయ ఉద్యానవన పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్దతుల పై జిల్లావ్యవసాయ వనరుల కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రేగులచెలక రైతుసేవా కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి కె.రాధ మాట్లాడుతూ వ్యవసాయశాఖ రైతులకు అందిస్తున్న పథకాలు అదే విధంగా ఈపంట నమోదు పంటల అధిక దిగుబడికి తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సచివాలయ సహాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి







తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రే మోన్మాది చేతిలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు ఝామున మృతి చెందిన బద్వేలు వాసి విద్యార్థిని మృతి పట్ల నూర్ బాషా యువజన సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజు లుగా రాష్ట్రంలో చిన్నారుల పై జరుగుతున్న దారుణాలను ఆయన ప్రస్తా వించారు. ప్రేమ పేరుతో మైనర్ బాలి కలపై దాడులు చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలనీ సూచించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుం బానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా చర్య లు తీసుకోవాలని కోరారు..ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవ ర్యాలీ



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం సర్కిల్ పరిధిలోని పోలీసులు సిబ్బందితో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం గ్రామాల్లోని అంతర్గత రహదారుల నిర్మాణం కోసంకోట్ల రూపాయలతో ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మండలంలోని పార్టీ నాయకుల తో కలిసిఅన్ని శాఖల అధికారులతో ఆదివారం పెద్ద ఎత్తున శంకుస్థాపన పూజా కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండలంలో మొట్టమొదటగా నడిగడ్డ. దూపాడు గొల్లపల్లి సోమేపల్లిరాజుపాలెం త్రిపురాంతకం గ్రామాల్లో మండలం లోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో రెండు కోట్ల రూపాయల మేర నిధుల తో ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీపీ గొట్టిము క్కుల రిష్కా మ్మ ఎంపీడీవో రాజకుమార్ ఏపీవో సుజాత ఎంఈఓ మల్లికార్జున నాయక్ ఏవో నీరజ మరియు పలు శాఖల అధికారులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు మేకల వలరాజు యాదవ్. మండల పార్టీ మాజీఅధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి. ఊట్ల సీతారామయ్య మాజీ సర్పంచులు దేవినేని చలమయ్య కటికి ఏడుకొండలు ఆళ్ళ నాసర్ రెడ్డి మల్లెల అల్లూర రెడ్డిలు కార్యకర్తలు నాయకులు ఎరిక్షన్ బాబుకు ఎగిరేగి సాదరంగా స్వాగతం పలికి పూలమాలలతో శాలవరపు ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఎలాంటి చొరవ లేనందున గ్రామాల్లోని విషయాన్ని తెలుసుకుని సత్వరమే గ్రామాలలోని అంతర్గత రహదారుల ను సీసీరులతో నిర్మాణం చేసి గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ఆయన అన్నారు.

## సేవ్ ది గర్ల్ చైల్డ్ వ్యాసంపై పోటీలలో గెలిచిన వారికి బహుమతులు



బాపట్ల, మేజర్‌న్యూస్: అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఈ నెల ఒకటవ తేదీన బాపట్ల మున్సిపల్ హైస్కూల్ నందు గవర్నమెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు సేవ్ ది గర్ల్ చైల్డ్ పై నిర్వహించిన మూడు రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతిగా 5000 రెండో బహుమతిగా 3000 మూడో బహుమతిగా 2000 రూపాయల చొప్పున చెక్కులు, ప్రశంసా పత్రాలు బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ చేతుల మీదుగా 9 మంది విజేతలకు కలెక్టర్ కార్యాలయము నందు అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రావు, డి ఆర్ ఓ సత్తిబాబు,డి ఐ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిప్యూటీ డెమో బి మరియమ్మ డీఎస్ఓ సాదిక్, విద్యాశాఖ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం



రేపల్లే, మేజర్‌న్యూస్: బేతపూడిలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన 40సంరాలు నుండి నివాసం ఉంటున్నా నిరుపేదలా ఇళ్లు తొలగించాలాని అధికారులు ఒత్తిడీ చేయటం ఆపాలని బాధితులతో కలసి గ్రీవెన్స్‌లో తాహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ బేతపూడి గ్రామంలో దళిత కుటుంబాలకు సంబంధించిన రోజువారి కూలీలా కుటుంబాలు,నడవలేని ఒక మహిళా దివ్యాంగురాలు గత 40 సంవత్సరాల నుండి ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ప్రజలకు,వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నివాసం ఉంటున్నారు. ఇప్పుడు నివాసం ఉంటున్నా ఆర్ అండ్ బి రోడ్డు పక్కన రాజకీయ పరపతి కలిగిన కుటుంబం వారు మేము పొలం కొనుగోలు చేసుకొన్నాము,మా పొలం ఎదురు మేమే అను భవించాలి. ఇక్కడి నుండి ఇళ్లు తీసేసి వెళ్ళిపోవాల్సిందే అంటూ కొత్త కొంతకాలం నుంచి ఒత్తిడి చేయటం జరిగిందన్నారు. నిరుపేదలుగా తమకు నివాసం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా ము,కావున శాశ్వత ఇళ్ళు ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో నిర్మా ణం చేసుకోనేప్పటివరకు ఇప్పుడు నివాసం ఉంటున్న చోటే నివాసం ఉండేలాగ అవకాశం కల్పించాలని బాధిత కుటుంబ సభ్యులు సిపిఎం నేతలు తాహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జి.ప్రకాష్,సిహెచ్. చంద్రలీలా, ఏం.నాగేశ్వరరావు యశ్వంత్ కుమార్,సిపిఎం నేతలు కేవీ.లక్ష్మణరావు, కె.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి హాకి పోటీలలో హైవెండ్ హై స్కూలు క్రీడాకారులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్ .రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు హైవెండు హై స్కూలు విద్యార్థులు పిట్టు భాను చంద్ర రెడ్డి 9 వ తరగతి, లుక్క గణేష్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల డైరెక్టర్ పెదమల్లు చాందిని తెలిపారు.అండర్ -17 నవంబర్ 3 నుంచి 5 తేది వరకు అండర్-14 నవంబర్ 8 నుంచి 11తేది వరకు అనకాపల్లి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెదమల్లు ఉదయ చంద్ర రావు, బి. సాయి మహేంద్ర, ఇన్చార్జి ఎస్ లక్ష్మి ప్రసన్న,పి ఈ టి శివ గోపి రాజు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# మహిళ దారుణహత్య కేసునమోదు: ఎస్ఐ సుమన్



సిఎస్ పురం, మేజరన్యూస్: పశుగ్రాసం కోసం పొలంవెళ్లిన మహిళను బంగారు వస్తువుల కోసం దారుణంగా హత్య చేసిన సంఘటన ఆదివారం మండలంలోని డిజిపేట గ్రామంలో జరిగినది.స్థానిక యస్ఐ సుమన్ తెలిపిన వివరాల ప్రకా రం డిజిపేట గ్రామానికి చెందిన డేగార త్తమ్మ (సుమారు 60సం)అను మహిళ పశువులకు గడ్డికోసుకుని రావడానికి డిజిపేట గ్రామానికి సమీపంలో దర్శిగుంట్ల గ్రామానికి వెళ్లే రహదారిలో పొలానికి వెళ్లినట్లు సాయంత్రం చీకటిపడేవరకు కూడా రాకపోవడంతో చుట్టుపక్కల వాండ్లు బంధువులు పొలం వద్దకు వెళ్లి చూడగా హత్యచేసి మెడలోని బంగారం గొలుసు,కమ్మలు హత్యచేసిన నిందితులు తీసుకువెళ్లినట్లు గుర్తించి స్థానికులు వెంటనే సమాచారం ఇవ్వగా పామూరు సిఐ భీమానాయక్, పోలీసుసిబ్బం దితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిం చినట్లు తెలిపారు. మృతురాలి బంధువు యం.వెంకటరమణ పిర్యాదుమేరకు వెంటనే కేసునమోదు చేసిన ట్లు సోమవారం ఉదయం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ వచ్చి సంఘటన స్థలాన్ని పరిస రాలను పరిశీలించినట్లు మృతురాలును పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించినట్లు యస్ఐ తెలిపారు. మృతు రాలుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఇతర ప్రాం తాల్లో ఉంటున్నారు. ఈసందర్భంగా కేసును అన్నికోణాల్లో విచారించి హత్యచేసిన దుండగులను పట్టుకుని కేసును చేదిస్తామని యస్ఐ తెలిపారు.

## విద్యుత్ చౌర్యంపై వేటపాలెంలో తనిఖీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖా చీరాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే .జాన్ థామస్ఆధ్వర్యంలో 36 బృందాలు వేటపాలెం లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా 3119 సర్వీసెస్ ఇన్స్పెక్షన్ చేసి, అధిక లోడు వాడే 76 సర్వీసెస్ కి 3,76,200/- ఫైన్ వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం డీఇఇ జే .శ్రీనివాసులు, చీరాల డీ ఇఇబి .హరి ప్రసాద్ రావు, పర్చూరు డీ ఇ ఇ ఎన్ .రమేష్, డీపీఇ, డీఇఇ మల్లికార్జున రావు, చీరాల, వేటపాలెం మండలంలోని ఏఇలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన మెరైన్ పోలీస్



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక బీచ్ వద్ద సోమవారం సూర్యలంక మెరైన్ సి.ఐ లక్ష్మారెడ్డి వారి సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ నుండి బీచ్ వద్దకు సంస్మరణ దినోత్సవం సందర్భంగా మార్చి-పాస్ట్ నిర్వహించి పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన ఆనంది



ఉలవపాడు, మేజరన్యూస్: ప్రకాశం జిల్లా త్రోవగుంటలో అండర్-17 వాలీ బాల్ విభాగంలో పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల విద్యార్థిని తూపిలి ఆనంది జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు షేక్ సలీం భాషా సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు, వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి బాలయ్య, ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి రిటైర్డ్ లెక్చరర్ రూ.లక్ష విరాళం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మెయిన్ రోడ్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానాభివృద్ధికి రిటైర్డ్ లెక్చరర్ గుద్దంటి రాధాకృష్ణమూర్తి లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు.శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థాన అధ్యక్షులు పుత్తూరి ఆంజనేయులుకి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేష శ్రీధర శర్మ,కార్యదర్శి పులిపాటి సాంబశివరావు, ఉపాధ్యక్షులు నారాయణ వెంకట్రావు, ఉప కార్యదర్శి గుద్దంటి పవన్ కుమార్, నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

బల్లికురవ మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం బల్లికురవ మండలంలోని జూనియర్ కళాశాల నుంచి నాలుగు కూడలి వరకు విద్యార్థులు, పోలీసు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూడలిలో మానవహారం చేపట్టారు. విద్యార్థులు, పోలీసు సిబ్బందితో కలిసి అమర వీరుల సేవలను గుర్తు చేసుకొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి వి చౌదరి మాట్లాడుతూ ఎంతోమంది పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే ఈరోజు ఇంత ప్రశాంతంగా జీవించగలుగుతున్నాం. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు సైనిక జవానులైతే



అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులని అన్నారు. శాంతి భద్రత ల పరిరక్షణలో పోలీసులు నిత్యం పోరాడు తు న్నారని, ప్రజలను కాపాడేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఆపద సమయంలో 'మేమున్నాం'అంటూ భరోసా కల్పిస్తున్నారు.ప్రజలు ఆత్మరక్షణలో ఉండిపోతే పోలీసులు ప్రాణాలను ఫణంగా పెట్టి ముందుకు సాగుతున్నారు. అసాంఘికశక్తుల నుంచి ప్రజల ను రక్షించే ప్రయత్నంలో ఎంతో మంది పోలీ సులు సమిదలుగా మిగిలి పోతు న్నారు. అలా ంటి వారిని స్మరించుకునేందుకు ఏటా అక్టోబరు 21న పోలీసు అమర వీరుల దినోత్సవం జరుపు కుంటున్నామని ఎస్ఐ జి వి చౌదరి తెలిపారు.

# డ్వాక్రా గ్రూపుల నుండి అధిక వడ్డీ వసూలు ఆపాలి: ఐద్వా బృందం డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: డ్వాక్రా గ్రూపు మహిళల నుండి అధిక వడ్డీ వసూలు చేయటం ఆపాలని ఐద్వా జిల్లా కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద డ్వాక్రా గ్రూప్ మహిళలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక గాంధీనగర్ కు చెందిన డ్వాక్రా గ్రూపు మహిళ నుండి యూనియన్ బ్యాంక్ వారు గత సంవత్సర కాలంగా గ్రూపు మహిళలకు ఇచ్చిన లోన్ కి అవసరానికి మించి అదిక వడ్డీ వసూలు



చేస్తున్నారని బ్యాంకు చార్జీల పేరుతో గ్రూపు సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండా వారి అకౌంట్లోని అమౌంట్ను బదిలీ చేసుకుంటు న్నారని తెలిపారు. ఈ తప్పుడు పద్ధతిని నివారించాలని పదేపదే స్థానిక అధికారులకు డ్వాక్రా గ్రూప్ మహిళలు విన్నవించినా పరిష్కారం కానందునే జిల్లా అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రజా విజ్ఞప్తుల కార్యాలయంలో డిఆర్ఓ శ్రీలతకు అర్జీ ఇచ్చారు. అక్కడే ఉన్న మెప్మా పిడి సమస్యను పరిశీలించి బ్యాంక్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఐద్వా ఒంగోలు నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, ఐద్వా నాయకురాలు యస్.డి అమీరున్నీసా, సిఐటియు నాయకులు ఎస్.డి. హుస్సేన్, డ్వాక్రా గ్రూపు మహిళలు వి.కోమలి, యం. అరుణా దేవి, కెవి. సుబ్బమ్మ, వి.లక్ష్మి, జి.శాంతకుమారి, వి.రమణమ్మ,శ్రీదేవి, యస్. తిరుపతమ్మ, యన్.సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్కేటింగ్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



అద్దంకి మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన స్కేటింగ్ పోటీలలో అద్దంకి శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరి చారు. ఆమేరకు బంగ్లా రోడ్డు నందుగల పాఠశాల ఆవరణ లో సోమవారం ఉదయం అభినందన సభ జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయులు కాట్రగడ్డ రవీంద్రబాబు మాట్లాడారు. విద్యార్థులు కే.సహస్ర(1వ తరగతి), రోడ్డు స్కైటింగ్‌లో బంగారు పతకం, రెంక్ స్కేటింగ్ లో రజిత పతకాన్ని గెలుచు కున్నారు. దేసు చాణక్య రింక్ స్కేంటింగ్ లో బంగారు పతకాన్ని, కె. శాన్వి రింక్ 1, 2 భాగాల్లో బంగారు పతకాన్ని, రోడ్డు స్కేటింగ్‌లో రజిత పతకాన్ని గెలుచుకున్నారు. ఐదవ తరగతికి చెందిన దర్శిని నాగసాహితి రోడ్డు స్కేటింగ్ లో మొదటిబహుమతిగా బంగారు పతకం, రింక్ స్కేటింగ్లో మొదటిభాగం రజిత పతకాన్ని, రెండవ భాగం మొదటి బహుమతిగా బంగారు పథకాన్ని దక్కించుకున్నారు. వి.దీక్షిత రింక్ స్కేటింగ్‌లో రెండో భాగంలో రజిత పతకం, రోడ్డు స్కేటింగ్ మూడవ భాగంలో రజత పథకాన్ని గెలుచుకున్నారు. ఆమేరకు యాజమాన్యం తరపున ఏజీఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు కాట్రగడ్డ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అంజూమ్, డీన్ కోటయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ గిరిబాబు, ఏవో నారాయణ, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## 3న ఎమ్మెల్యే ఉగ్ర అధ్వర్యంలో"ప్రజాదర్బార్"లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్‌పురం,మేజర్‌న్యూస్:ఈనెల 23వతేది బుధవారం మధ్యాహ్నం 2గంటల నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి హాజరవుతారని కావున మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు తమసమస్యలకు సంభందించి అర్జీలు ఇవ్వగలరని పరిశీలించి వెంటనే పరిష్కరించగలరని మండల ప్రజలు ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇబ్బందులు లేకు ండా ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మండ లంలోని అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారని సమస్యల పరిష్కారానికి చక్కటివేదిక ప్రజాదర్బార్ అని నిర్వాహకులు తెలిపారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవ వేడుకలు

ఉలవ పాడు మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం సి.ఎస్.పి.ఎస్ లో సి.ఐ శివన్నారాయణ ఆధ్వర్యంలో పోలీసు సంస్మరణ దినోత్సవం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పాఠశాల విద్యార్థులు కలిసి రామాయపట్నం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అమరులైన పోలీసులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు.సెంటర్ లో మానవహారంగా ఏర్పడి దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన అమర పోలీసుల సేవలు మరువలేనివని కొని యాడారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.లు షేక్ షరీఫ్ పి ఈశ్వరయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాస్ పథకంతో మహిళల్లో సంపూర్ణ అక్షరాస్యత



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మహిళల్లో అక్షరాస్యతను పెంచేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఉల్లాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టినట్టు వెలుగు ఏపిఎమ్ హనుమంతరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం వీఓఏలు,వయోజన విద్యశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల్లో మహిళలందర్నీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే పథకం ప్రధాన ఉద్దేశమని , నవంబర్ 5 నుండి శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి రోజూ సాయంత్రం 5నుండి 7 గంటల వరకు తరగతులు ఉంటాయని సూపర్ వైజర్ రవీంద్రనాథరెడ్డి వివరించారు. సిసిలు కోటేశ్వర్రావు, దాసు పలు గ్రామాలకు చెందిన విలేజ్ ఆర్గనైజర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

సీఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం జీవపోషకులకు ఉచితంగా అందిస్తున్న జీవాల నట్టల నివారణ మందును సోమవారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం పరిధిలో రైతులకు అందజేశారు. ఈసంద ర్భంగా సచివాలయ పశువైద్య సహాయకులు అమృత మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గొర్రెలు, మేకలలో వర్షాకాలం సీజనులో నట్టలు అధికంగా ఉంటున్నట్లు వాటి నివారణకు ప్రభుత్వం ఉచితంగా మందు అందజేస్తున్నట్లు జీవపోషకులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జీవపోషకులకు నట్టల నివారణ మందు అందజేశారు.

## బస్సు ఎక్కుతున్న మహిళ బంగారు ఆభరణాల పర్సు అపహరణ

అద్దంకి మేజర్‌న్యూస్: ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా తన సంచిలోని బంగారు ఆభరణాల పర్సును గుర్తు తెలియని మహిళలు అపహరించారు. ఈసంఘటన సోమవారం మధ్యాహ్నం అద్దంకి ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద చోటు చేసుకుంది. సంచిలో మూడు సవర్ల బంగారు గొలుసును చాకచక్యంగాతస్కరించారు. దీని విలువ సుమారు రూ.1.50 లక్షల వరకు ఉంటుంది. బాదితురాలు బోడిపాక దయమ్మ అందించిన సమాచారం మేరకు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు చెందిన దయమ్మ అద్దంకి ఎల్ఎఫ్ నగర్ వద్ద నివాసముంటున్న ఆమె అక్క కుమారుడు సువర్ణరాజు ఇంటికి వచ్చింది. రామాటాకీస్ బజారు లోని బంగారు దుకాణంలో పాత, బంగారం స్థానంలో కొత్తగా మూడు సవర్ల బంగారం గొలుసు తయారు చేయించుకుంది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బంగారు గొలుసున్న సంచిని మరో భుజాన వేసుకుని చేతిలోని మరో సంచితో బస్టాండ్ కు వచ్చింది. ఒంగోలు బస్సు ఎక్కే క్రమంలో గేటు వద్ద గల ఇద్దరు అపరిచిత మహిళలు ఆమెను గమనించారు. రద్దీ అధికంగా ఉండటంతో వారిని తప్పుకుంటూ లోపలకు వెళ్లిసీట్లో కూర్చున్న తరువాత సంచి బరువు తగ్గిపోవటంతో అనుమానించి పరిశీలించుకుంది. అప్పటికే బ్లేడుతో సంచిని కోసి అందులోని బంగారు గొలుసు అపహరించుకున్నట్లు గుర్తించింది. దీంతో లబోదిబో మంటూ కేకలు వేయడంతో ఆర్టీసీ అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆమేరకుబాదితురాలిని వెంట బెట్టుకొని ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ వాకబు చేశారు. అయినప్పటికీ ఆగంతకుల జాడ కనిపించ లేదు. దీంతో పోలీస్‌స్టేషన్లో బాదితురాలు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి: తహసిల్దార్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఉండే ప్రజతమ సమస్యలపై పలు రకాల అర్జీలను ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో అర్జీలు అందజేసి తమ సమస్యలను పరిష్కరిం చుకోవాలని మీకోసం కార్యక్రమం ప్రతి సోమ వారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిం చడం జరుగుతుందని తహసీల్దార్ విజయ భాస్కర్ తెలిపారు ఈ అవకాశాన్ని మండలం లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, సోమవారం 2 అర్జీలు వచ్చాయని తెలిపారు మండలంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తమ భూ సమస్యలుపరిష్కరి ంచాలంటూ పలువురు అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు.

## గిరిజనులకు ఉచిత సేవలు: తహసీల్దార్



అద్దంకి మేజర్‌న్యూస్: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఉచిత సేవలు అందిస్తుందని తహసీల్దార్ జీ శ్రీచరణ్ తెలిపారు. ఆమేరకు ఆయన ఛాంబర్లో రెవిన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో 80 మందిని గిరిజనులను గుర్తించి వారికి పుట్టినతేదీ ధృవపత్రాలు, ఆధార్ కార్డులు అందిస్తున్నామ న్నారు. ఇప్పటికే వాటికి సంబందించిన ప్రతిపాదనలు చీరాల ఆర్డీవో కార్యాలయం వద్దకు చేర్చామన్నారు.అద్దంకి పట్టణంలోని 8, 10 సచివాలయాల్లో ఆధార్ సేవలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో స్థానచలనం కలిగిన సిబ్బంది కి వీడ్కోలు, స్వాగతాలు నిర్వహించారు.

## 96వ రోజు 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ పేరుతో ఒంగోలు నగరంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు ఉచిత భోజన సదుపాయం 96వ రోజుకు చేరుకుంది. జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ అన్నదాన కేంద్రానికి ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లాస్-1 కాంట్రాక్టర్ షేక్ షాహుల్ అహమ్మద్... తల్లి జుబేదా బేగం... వర్ధంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఈ అన్నదాన కేంద్రానికి ముందుకు వచ్చి సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోటా సుధాకర్, పర్శ కోటయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర కీలకం

**- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా పోలీసు అమర వీరుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసు అమర వీరులు చూపిన దైర్యం, క్రమ శిక్షణ ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి ఆదర్శ ప్రాయమని అన్నారు. అనంతరం పోలీసులు, విద్యార్థుల ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. చర్చి సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, మాధవరావు, కోటయ్య, టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎమ్. రమేష్ బాబు, నవ కుమార్, పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 'బంగారు బాల్యం'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి

### జిల్లాలో బాల కార్మికులు, బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా పని చేయాలి

### ప్రభుత్వాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాల్యమనేది ప్రతి ఒక్కరికీ బంగారుమయం కావాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. ఈ దిశగా జిల్లాలోని 18 ఏళ్లలోపు వారందరికీ విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పనే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. అందుకే జిల్లాలో 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించినట్లు చెప్పారు. సోమవారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీటిని నివారించడంతో పాటు స్కూల్ డ్రాపవుట్స్ తగ్గింపు, ఎవరూ బాలకార్మికులుగా ఉండకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఆయా వయస్సుకు తగినట్లుగా బాలలు అంగన్వాడీలు, పాఠశాలలు, కాలేజీలలో ఉండేటట్లు చూస్తున్నామన్నారు. వారి ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. జిల్లా యంత్రాంగం చేపడుతున్న ఈ చర్యలకు స్వచ్ఛంద సంస్థలు కూడా అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ దిశగా ఆయా సంస్థల ప్రతినిధుల నుంచి ఆమె సలహాలు, సూచనలు కోరారు. జిల్లాస్థాయిలో మాదిరిగానే డివిజన్, మండల, గ్రామస్థాయిలోనూ వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడంతో పాటు బాలల హక్కులు, సమస్యలపై ఆయా స్థాయిలలో సమావేశాలు నిర్వహించడానికి నిర్దిష్ట తేదీలను కూడా ఖరారు చేస్తే బాగుంటుందని వారు సూచించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బాలల సమ్మిళిత అభివృద్ధే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టిందన్నారు. స్వచ్ఛంద సంస్థల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలు సాక్షాత్కరించేలా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయా సంస్థలను కోరారు. ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, డి.ఈ.ఓ. (ఇన్ఛార్జి) సుబ్బారావు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, డి.ఎం హెచ్.ఓ. సురేష్ కుమార్, డి.ఆర్.డి.ఏ. పి.డి. వసుంధర, మెప్మా పి.డి. రవికుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధ రావు, బి.సి. సంక్షేమ అధికారి అంజల, జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్ బాల ప్రభాకర్, మహిళా పోలీసుస్టేషన్ అధికారులు, బచన్ బచావో అందోళన్, ఎం.వి ఫౌండేషన్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్, సార్డ్స్, గ్రామాలయ, చిల్డ్రన్ బిలీవ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐ.టి.సి. సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దిశెట్టి వరలక్ష్మీ జన్మదిన వేడుకలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు నాడు అంగన్వాడి డ్వాక్రా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని 29వ డివిజన్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. డివిజన్ నేతలు, నగర నేతలు విచ్చేసి పుష్ప గుచ్చాలు అందజేసి వరలక్ష్మికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నగర పార్టీ అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరావు, నగర టౌన్ ప్రధాన కార్యదర్శి బొల్లినేని వాసు కృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పార్ల మెంట్ అధికారి ప్రతినిధి బండారు మదన్, 29వ డివిజన్ ఇంచార్జ్ దాయనేని ధర్మారావు, పోతంశెట్టి దుర్గాప్రసాద్ గుంజి విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు పెద్దిశెట్టి చంద్ర, ఇంకా నగర టీడీపీ డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, సెక్షన్ ఇన్చార్జీలు, తెలుగు మహిళా నాయకు రాలు ఆర్ల వెంకటరత్నం,తేళ్ల అరుణ, నాళం నరసమ్మ, కామరాజు గడ్డ కుసుమకుమారి, నిడమానూరి పావని, మండువ లావణ్య,షేక్ అజీమున్, ప్రశాంతి, నల్లబోతు రమణ, చెరు కూరు అంజమ్మ, షేక్ ఆరీఫా, బీరం అరుణా రెడ్డి,పాదర్తి సుజాత, వైష్ణవి, దాక్షాయిణి వీరితోపాటు మరి కొంతమంది టీడీపీ మహిళా నాయకులు, జనసేన వీర మహిళలు బొందిల శ్రీదేవి, పల్లా ప్రమీల,నక్కా ప్రమీల,సుంకర కళ్యాణి, కోసూరి శిరీష, గోవిందుల కోమలి, ఉష, వీరితో పాటు కొంతమంది వీర మహిళలు,బిజెపి నాయకుడు రాయపాటి అజయ్ బాబు, జిల్లా, టౌన్ ఐ టీడీపీ నాయకులు మరియు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వివిధ కమిటీల్లో ఉన్నటు వంటి నాయకులు కార్యకర్తలు మహిళలు అందరూ పాల్గొన్నారు.




# ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

### సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 69 ఫిర్యాదిదారులు అందాయి. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి నిర్ణీత సమయంలో వాటిని పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగిపోయాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్‌తో సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ వివిధ మార్గాలలో తెలుసుకొని, మీ పేరు, అడ్రెస్స్, ఆధార్ నెంబర్‌తో వచ్చిన కొరియర్‌లో తుపాకీ, డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ పిల్లలు, భర్త, కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్‌లో మోసం జరిగిందని అనేక రూపాల్లో మిమ్మల్ని బయపెట్టి డబ్బులు అడుగుతారని వివరించారు. మీ పేరుపై ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్, వీడియో కాల్ చేసి ప్రజలు అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు కానీ సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి భయపెట్టి, డబ్బులు ట్రాన్సఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్, బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్, ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని సోమవారం నాగులుప్పలపాడు ఎస్.ఐ. శ్రీకాంత్ వారి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. స్కూల్ పిల్లలు, ఆటో యూనియన్ సభ్యులు, ప్రజలుతో కలసి ర్యాలీ చేపట్టారు. ఇందులో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి ఎస్.ఐ. మాట్లాడుతూ సమాజం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోలీసులు విధులు నిర్వహిస్తుంటారని, రాత్రి శక్తులను ఎదుర్కొనే గ్రామంలో ఒక్కోసారి అమరులవుతుంటారని రాత్రి పగలు అనే తేడా లేకుండా ఉద్యోగాలు చేస్తూ సంఘవిద్రోహశక్తుల నుండి సమాజాన్ని కాపాడుతూ విధులు నిర్వహించడంలో అమరులైన వారి గౌరవార్థం వారి జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకునేలా ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తారన్నారు. గారు కొనియాడారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ ల జ్ఞాపకాలను మరువలేమన్నారు.

## పోలీస్ అమరవీరులకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: శాంతి భద్రత పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీస్ అమర వీరులని స్మరించుకోవటం చేయాలన్నారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్ల పాలెం మండలం పెదగొ ల్లపా లెం పంచా యతీలోని నక్కల వారిపాలెం గ్రామంలో గ్రామ స్తుల సహకారంతో గ్రామ దేవత పోలేరమ్మ తల్లి,పోతు రాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కారంచేటి దక్షిణామూర్తి గురుకుల్ బృందం ఆధ్వర్యంలో నిత్యపూజ ,గర్తపూజ ,దాతు ,రత్నన్యాసం,ప్రాణ ప్రతిష్ట, గోదర్పణ, అన్నదర్శనములు,కుష్మనండ చేదన, కుంభాభిషేకం, పూర్ణాహుతి,ఆశీర్వచనం అనంతరం శ్రీ పోలేరమ్మ , పోతు రాజు స్వాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు.గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.అనంతరం 1000 మందికి అన్న సం తర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులు బాల్యం నుండే సేవా గుణం కలిగి ఉండాలి




పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు బాల్యం నుంచే సేవా గుణం కలిగి ఉండాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ రిటైర్డ్ ఎం ఈ ఓ కే యల్లమందా రెడ్డి అన్నారు.సోమవారం పొదిలి లోని స్థానిక శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల లోని ఇంటర్మీడియేట్ విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం -నైతిక విలువలు అంశం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ పొదిలి డైరెక్టర్ మరియు అధ్యాపకురాలు వై కిరణ్మయి,నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ వాడకం దారుల నుంచి రూ. 69వేలు అపరాధ రుసుము వసూళ్లు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలో అక్రమంగా విద్యుత్తును వినియోగిస్తున్న 29 మంది నుంచి రూ. 69,000 పైగా అపరాధ రుసుము వసూలు చేసినట్లు దర్శి ఏ డి ఈ హరిబాబు తెలిపారు. సోమవారం స్థానిక విద్యుత్తు ఉప కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి విద్యుత్ డివిజన్ పరిధిలోని 72 మంది విద్యుత్తు సిబ్బంది 3200 కనెక్షన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా వాడుతున్నా వారిని గుర్తించి వారి నుంచి అపరాద రుసుము వసూలు చేశామన్నారు. అక్రమంగా విద్యు తును వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడి ఈ ఈ శ్రీనివాసరావు, డిపిఏఈ హైమావతి, ఏ ఈ ఎస్ వీరబ్రహ్మం, సబ్ ఇంజనీర్ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీవోనను కలసిన ఎన్జీవో నాయకులు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె డివిజనల్ అధికారిణి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రామలక్ష్మిని సోమవారం ఏపీ ఎన్జీవోస్ రేపల్లె తాలూకా యూనిట్ సభ్యులు మర్యాదపూర్వం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఏ అంకమ్మరావు, కె ఎస్ వి గంగాధర్ రావు, టీ ఝాన్సీ లక్ష్మీబాయి, వైస్ ప్రెసిడెంట్ రాఘవయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ వైవి కృష్ణయ్య, జాయింట్ సెక్రెటరీ ఎం.యల్లయ్య, అనుపమమ్మ, ఎం శ్రీనివాసరావు, జి బాబురావు, ట్రెజరర్ ఎస్ శ్రావణ్ కుమార్, సిహెచ్ ఝాన్సీ రాణి, కె అలేఖ్య బాయ్, ఏం పర్వాటేశ్వరరావు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటాం



బాపట్ల మేజర్ న్యూస్: ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. అక్టోబర్ 21న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేశారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భు వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 39 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. మహిళ సంబంధిత ఫిర్యాదులపై పోలీసు అధికారులు వేగంగా స్పందించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టుని పరిశీలించిన సిపిఐ బృందం



కందుకూరు, మేజర్‌న్యూస్: సోమవారం కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలంలో ఉన్నటువంటి రాళ్లపాడు ప్రాజెక్టుని ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బి.సురేష్ బాబు మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిని చూసి రైతులు ఆనందంతో ఉన్నారని ఈసారైనా ప్రభుత్వం రైతులకు సాగు నీరు ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి ప్రాజెక్టు కింద నీరు లేక రైతులు వరి సాగు చేయలేక భూములను బీడిగా పెట్టడం జరిగిందని ఈసారి కురిసిన వర్షాలకి ప్రాజెక్టు నిండుకుండలా ఉందని అదేవిధంగా సోమశిల వరద నీళ్లు రావడంతో రాళ్లపాడుకి రావాల్సిన వాటనీరు కూడా వస్తుందని ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకొని రైతులకు సాగుకు నీళ్లు ఇవ్వాలని అదేవిధంగా ప్రాజెక్టు కింద ఉన్న నోట మూడు గ్రామాలకు త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూతల శ్రీనివాసులు, కసు కుర్తి సుబ్బారావు, పంట మాల్యాద్రి, ఎస్కే ఖలీల్ పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి



రేపల్లే మేజర్ న్యూస్: నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకొని సామాన్యులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో సోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారిణి రామలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ సామాన్యులకు అతి భారంగా నిత్యవసర వస్తువుల ధరలు ఉన్నాయని వాటి వల్ల సామాన్యులు చేతి పని వారు రోజు కూలి పనులు చేసుకునేవారు నానా ఇబ్బందులు పడుతూ కడుపునిండా అన్నం కూడా తినలేక పోతున్నారని అధికారులు సామాన్యులకు నిత్యవసర వస్తువుల ధరలను అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారి కోరారు ఈ కార్యక్రమంలో కోనపురెడ్డి వెంకటేశ్వర్లు, నల్లూరి వెంకట కృష్ణమాచార్యులు, వి సాంబశివరావు, శ్రీమన్నారాయణ, కొడాలి ఆనంద్, వెంకట్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంజనేయులుకు పురస్కారం



పొదిలి, మేజర్‌న్యూస్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి హెల్త్ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి ఆంజనేయులు మదర్ తెరిసా పురస్కారం దక్కించుకున్నారు. దివ్యాంగ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేసే సేవలను గుర్తించి మదర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం 2024 అవార్డుని హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల బుల్లి బాబు గారు మాట్లాడుతూ అన్ని ఉన్న ఎవరు స్వార్థం వాళ్ళు చూసుకుంటున్న ఈ రోజుల్లో శరీరం సహకరించకపోయిన ఆంజనేయులు లాంటివాళ్ళు దివ్యాంగులకు మాత్రమే కాకుండా పేదలకు వృద్ధులకు ఎన్నో విశిష్టమైన సేవలు చేస్తున్నారని వీరికి మదర్ తెరిసా సేవ పురస్కారం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, కార్యదర్శి బ్రహ్మారెడ్డి, రాధా, శ్రీను, రమణయ్య, ఆచారి తదితరులు పాల్గొన్నారు

## మసీద్ ప్రక్కన మద్యం షాపు తీసివేయాలని ప్రజలు ఆందోళన



చీరాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు తెచ్చుకున్న మద్యం వ్యాపారులు మసీదులు, చర్చిలకు, గుడులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. ఈపురుపాలెం గ్రామం నుంచి తోటవారిపాలెం కు వెళ్లే మసీద్ దగ్గర మద్యం షాపు తీసివేయాలని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అనంతరం చీరాల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే మసీదు వద్ద కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా మద్యం షాపును ఏర్పాటు చేస్తున్నారన్నారు. తక్షణమే మద్యం షాపును తీసివేయాలన్నారు. దానిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల మందు ఈనెల 23 నుంచి పంపిణీ



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతుల పంటల దిగుబడిని ఎలుకలు తగ్గిస్తున్నాయని వాటి నిర్మూలనకు మందును ఈ నెల 23 నుంచి పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ సంచాలకులు ఆర్ .విజయ బాబు తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంటల కోత పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలలో సెలెక్ట్ చేయవలసిన సర్వే నెంబర్లు రాండం నెంబర్ ఆధారంగా సెలెక్ట్ చేయడం ఫారం ఒకటి రెండు పూర్తి చేసే విధానం ఆన్లైన్ యాప్ ద్వారా రిపోర్ట్‌ను ఎంటర్ చేసే విధానం గురించి అధికారులకు వివరించారు. ఒక ఎకరం పంటను సరాసరి దిగుబడి ని ముందుగా అంచనా వేయవచ్చు అని తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రైతులు నూకలు నూనెలను రైతు సేవ కేంద్రముల వద్దకు తెచ్చుకోవాలని విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్‌లు ముందు కలిపి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ కే నాగ శ్రీనివాసరావు, విలేజ్ అగ్రి కల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా శ్రేణుల సత్కారం అందుకున్న మేరుగ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన డాక్టర్ మేరుగ నాగార్జునను వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల నాయకులు ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బాపట్ల జిల్లాకు నూతన పార్టీ అధ్యక్షులుగా మెరుగు నాగార్జునను ఎంపిక చేయడం జరిగింది.ఈ కాలంలో సోమవారం ఆయన బాపట్లలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గం నుంచి కొల్లూరు మండలం చినపులివర్రు భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు, పల్లికోన తదితర గ్రామాల నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా చిన్నపులివర్రు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్న వెంక య్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కూచిపూడి మోషే. వేమూరు నియోజ కవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు ఆళ్ళ మూడి మధు బాబు, గుంటూరు రవీం ద్ర,గురిందపల్లి సునీల్,శ్రీకాంత్ తదిత రులు భారీ గజమాలతో నాగార్జునను సత్కరించారు. అదేవిధంగా భట్టిప్రోలు నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ జన విభాగం కార్యదర్శి పీజీ అరుణ శాస్త్రి,పల్లెకోన సర్పంచ్ బోల్లెద్దు ప్రతాప్ తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలో బహుమతి పొందిన సూరేపల్లి విద్యార్థిని



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: "సేవ్ ద గర్ల్ చైల్డ్"అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో సూరేపల్లి వీ పి ఎండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని శనగపల్లి నవ్య బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస శర్మ తెలిపారు.ఈనెల ఒకటో తేదీ బాపట్ల మునిసిపల్ ఉన్నత పాఠశాల నందు జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలో పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని శనగపల్లి నవ్య ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం బాపట్లలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్ చేతుల మీదుగా రూ 3 వేల నగదు బహుమతిని అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పాలక వర్గ అధ్యక్షులు యేపూరి చలమయ్య, కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు విజేతగా నిలిచిన విద్యార్థిని శనగపల్లి నవ్యను ఆమెకు శిక్షణను ఇచ్చిన ఉపాధ్యాయురాలు కె. శ్యామ్ కుమారిని అభినందించారు.

## అశువులు బాసిన అమర పోలీసులకు ఎస్ఐ ప్రేమ్ కుమార్ నివాళులు

కొండేపి, మేజర్‌న్యూస్ విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసులకు కొండపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ 1959వ సంవత్సరం అక్టోబర్ 21 తేదీన జమ్మూ కాశ్మీర్లోని హిమాలయ పర్వతశ్రేణుల్లో సముద్రమట్టానికి 5 కిలో మీటర్లు ఎత్తు గల దేశ సరిహద్దు అయిన లడక్ లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో భారతదేశంపై, చైనా దురాక్ర మణకు పాల్పడిందని, రక్తాన్ని గడ్డ కట్టించే చెరలో దేశ రక్షణ కోసం డ్యూటీలో ఉండి అకస్మాత్తుగా దొంగ దెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటం చేసి పది మంది జవానులు అశువులు బాసారని, వారి త్యా గాలకు స్పూర్తిగా అక్టోబర్ 21న పోలీసులు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ అమర వీరుల సంస్మరణ దినోత్సవాలు ఈనెల 31 వరకు నిర్వహిస్తున్నామనితెలిపారు. ముందు గా పాఠశాల కళా శాల విద్యార్థినీ విద్యార్థులతో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ బొమ్మ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మరి పూడి ఎస్సై రమేష్ బాబు,పొన్నలూ రు ఎస్సై కె. అనూక్, కొండపి సర్కిల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: మహిళలు స్వశక్తితో వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం పులివెంకటరెడ్డి పార్క్ వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు వారు ఇళ్ళ వద్ద తయారు చేసిన ఉత్పత్తులను నాణ్యమైన ఉత్పత్తులను అమ్మడమే కాకుండా చాలా తక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నా రని, ప్రతి ఒక్కరూ మహిళల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను, వస్తువులను కొనుగోలు చేయడం వలన వారిని ప్రోత్సహించిన వారు అవుతారన్నారు. వీరు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ రమణమ్మ, సీఎల్ఆర్ పి.దీప్తి, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసుల రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, అర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని,అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో నమోదు తదితర అంశాలపై పార్టీ శ్రేణులు దృష్టి సారించాలని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. సోమవారం వేమూరులోని లక్ష్మి పద్మావతి కల్యాణ మండపంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ 2025 మార్చిలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల గురించి కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే సభ్యత నమోదు కార్యక్రమం గురించి చర్చించారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 125 రోజుల్లో 125 విజయాలు సాధించిన మంచి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై వైసీపీ నాయకులు పూటకో అబద్ధం,రోజుకో కుట్ర చేస్తున్నారన్నారు. త్వరలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుం దన్నారు. దానిపై కూడా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పల్లెపండుగ పేరిట పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే విధంగా సూపర్ సిక్స్ పాలసీలు అమలు చేస్తున్నామన్నారు. ఉచిత ఇసుక పారదర్శకమైన నూతన మద్యం విధానంపై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదును వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, నాయకులు దండే వెంకట సుబ్బారావు,వాకా శేషుబాబు, మైనేని మురళీకృష్ణ,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్,వి ఎస్ కే ప్రసాద్,శివారెడ్డి వేమూరు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ఒక పక్క బడి-మరో పక్క గుడి

### -మధ్యలో మందుబాబుల అలజడి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ సెంటర్లో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.మనోజ్ కుమార్ భట్టిప్రోలు తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈ వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రయివేటు వ్యక్తులకు టెండర్లను అప్పగించిన అనంతరం ఈ నెల 16వ తేదీన భట్టిప్రోలు లోని బస్టాండ్ వద్ద వైన్ షాపును ఏర్పాటు చేశారన్నారు.నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణానికి ఒకపక్క తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల మరోపక్క బస్టాండ్ లో ఆంజనేయస్వామి గుడి ఉన్నాయన్నారు.గుడికి మద్యం దుకాణానికి మధ్య 100 మీటర్లు దూరం కూడా లేదన్నారు.ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు మద్యం దుకాణం ముందుగానే వెళ్ళవలసిన పరిస్థితి ఉందన్నారు.అదేవిధంగా రోజు వివిధ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్టాండ్ దగ్గర కాలేజీ బస్సులు ఎక్కవలసిన పరిస్థితి ఉందన్నారు.రోజువారి ప్రయాణించే సాధారణ మహిళలు కూడా బస్టాండ్ నుండే ఆర్టీసీ బస్సులలోను ఆటోలలోను ప్రయాణం చేస్తారని తెలిపారు.ఈ పరిస్థితుల మధ్య బస్టాండ్ పక్కనే నూతనంగా మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయడం వల్ల మహిళలు, విద్యార్థులు ఆకతాయిల వేధింపులకు గురయ్యే అవకాశం ఉందన్నారు.కావున గుడి,బడికి వంద మీటర్ల దూరంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడి దుకాణాన్ని అక్కడి నుంచి తరలించే ఏర్పాటు చేయాలని కోరారు.

## జనసేన పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే చర్యలు చేస్తే ఉపేక్షించం



వేమూరు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలో లిక్కర్ లైసెన్సుదారులను జనసేన నాయకులుగా చెప్పుకు నేవారు బెదిరించి వాటాలు అడగడం పార్టీ నిబంధనల కు,పార్టీ అధినేత ఆశయాలకు విరుద్ధమని ఇటువంటి చర్యలను పూర్తిగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పేర్కొన్నారు,సోమవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ జనసేన అధినేత ఆశయాలు తుంగలో తొక్కిస్వలాభం కోసం కొంతమంది నాయకులు చేస్తున్న తప్పిదాల మూలంగా పార్టీకి చెడ్డ పేరు వాటిల్లుతుందని ఇటువంటి అనైతిక చర్యలను పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. పార్టీకి,పార్టీ అధినేతకి తలవొంపులు తెచ్చే చర్యలను అధిష్టానం ఉపేక్షించదని హెచ్చరించారు. వేమూరు నియోజకవర్గంలో లిక్కర్ షాపుల్లో వాటాల కోసం ఎగబడుతున్న విధానాలు ఇప్పటికే పార్టీ అధిష్టానం దృష్టికి చేరాయని తగిన సమయంలో పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకుంటుందని అనురాధ తెలియజేశారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, అవినీతి రహిత సమాజం కోసం జనసేన పార్టీ పనిచేస్తుంటే కొంత మంది నేతల మూలంగా తలవొంపులు వస్తున్నాయన్నారు. ఇటువంటి నాయకులు ఇకనైనా తీరు మార్చుకుని పార్టీకి మచ్చ తెచ్చే పనులను విరమించుకుని పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అనురాధ హితవు పలికారు.

# నేటి సుత్తి కర్మాగారం ఏర్పాటుకు స్థల పరిశీలన





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం నందు మురుగు నీటి శుద్ధీకరణ కర్మాగారమునకు అనువైన స్థలాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. జమ్ములపాలెం రోడ్డు నందు గల డంపింగ్ యార్డ్ లోని అనువైన ప్రదేశాలలో ఒకటైన ప్రతి పాదిత స్థలమను గురించి మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి శాసనసభ్యుల వారికి వివరించారు. శారదాపురి కాలనీ నుండి డంపింగ్ యార్డ్ వరకు ఉన్నటువంటి మురుగు కాలువలను కలుపుతూ శుద్ధి చేసుకొనుటకు అదేవిధంగా తవ్వకాలువ నుండి ఎక్కువ మురుగునీరు వచ్చుచున్నందున సదరు ప్రదేశము నందు కూడా శుద్ధికరణ కర్మాగారాన్ని ఏర్పాటు చేసుకొనుటకు అనువైన స్థలాన్ని సేకరణకు,పట్టణంలోని డివైడర్లు సుందరీకరణ నిమిత్తం ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక రెవెన్యూ పరిధిలో బెంగుళూరు కడప విజయ వాడ(బికెవి) జాతీయ రహదారిలో సర్వేనెంబర్ 224లో భూములు కోల్పోతున్న అర్హులైన రైతులను గుర్తించడానికి ఎంజాయ్మెంట్ సర్వేను సోమవారం ప్రారంభించినట్లు తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సర్వేనంబర్ 224కు సంభందించిన రైతుల దరఖాస్తులను స్వీకరించి సచివాలయంల సర్వే సిబ్బందితో సర్వే చేయిస్తున్నట్లు వారంరోజులపాటు రేగులచెలక రెవెన్యూ సర్వే నెంబర్ 224 ఎంజాయ్మెంట్ సర్వే చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.

## వెంకటేశ్వర్లుకు ఘన నివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మళంపాడు అంబేడ్కర్ నగర్ చెందిన టీడీపీ నాయకుడు గొర్రె ముచ్చు. చేజర్లయ్య తండ్రి గొర్రెముచ్చు వెంకటేశ్వర్లు ఆదివారం అనారోగ్యంతో మరణించినారు. వారి భౌతికాయనికి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, ఇస్తర్ల శ్రీనివాసరావు, సాధు కొండలరావు, కోతి కోటేశ్వరరావు, అట్లూరి అశోక్, యలమంద, పాలపర్తి శ్రీను, సంకె సుబ్బారావు తదితరులు మృతుడు వెంకటేశ్వర్లు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుడు వెంకటేశ్వర్లు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మూడేళ్లు కష్టపడితే ఆ తర్వాత లాభాలే లాభాలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయానికి మించింది లేదు ప్రస్తుతం రైతు రసాయానిక ఎరువులు, పురుగు మందులు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. అప్పికట్ల యూనిట్ ప్రకృతి వ్యవ సాయ అధికారి లక్ష్మీనారాయణ. పెట్టుబడులు అధికంగా పెరిగి గిట్టుబాటు కాక అధిక ధరలతో రైతులు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. మూడేళ్ల పాటు కష్టపడితే చాలు ప్రకృతి వ్యవసాయానికి భూమి అలవాటు పడుతుందని పెట్టుబడులు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వస్తాయన్నారు. ప్రత్యేకంగా ఉద్యాన పంటలకు ప్రకృతి వ్యవసాయమే మేలని తెలిపారు. బాపట్ల పట్టణం నందు రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా వెలుగు కార్యాలయం ముందు ప్రకృతి వ్యవసాయం ఆధారిత కూరగాయలను పంపిణీ చేశారు.

## యస్ఐ సుమన్‌ను సత్కరించిన పాములపాటి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసుస్టేషన్ యస్ఐ ఆర్.సుమన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, సి.ఎస్.పురం పంచాయతీ ఉపసర్పంచ్ పి.నరసయ్య కలిసి శాలువాతో సత్కరించి నారాయణస్వామి ఫోటో అందించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరించాలని అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేస్తానని ఎస్ఐ సుమన్ నాయకులకు తెలిపారు.

## యాజమాన్య నిర్ణయాలు వెనక్కు తీసుకోవాలి: జీవితబీమా ఏజెంట్లు




అద్దంకి, మేజరన్యూస్: బీమా రంగంలో పాలసీదారులకు, ఏజెంట్లకు నష్టం చేకూరుస్తూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని జీవిత బీమా ఏజెంట్ల సంఘం ప్రతినిధులు అన్నారు. స్థానిక జీవితబీ మా కార్యాలయం వద్ద సోమవారం ఉదయం నిరసన చేపట్టారు. కనీస బీమా రూ.1 నుంచి రూ.రెండు లక్షల కు...పెంచడం పట్ల సాధారణ కుటుంబాలు బీమా సదు పాయాన్ని కోల్పోతున్నాన్నారు. యాజమాన్యం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రెండు వర్గాల వారు నష్టపో తున్నట్లుచెప్పారు. పాతవిధానాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చుండూరి నరసింహ రావు, వల్లెం నాగేశ్వరరావు,మురళీకృష్ణ, సుబ్బారావు, శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వర్షాలపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కె.మాధవరావు అన్నారు. మండల పరిధిలోని ఉసుల్లపల్లి గ్రామంలో సోమవారం సందర్శించిన సందర్భంలో వర్షం కురిసేటప్పుడు కరెంటు స్తంభాల వద్ద చిన్న పిల్లలను వెళ్లకుండా చూడాలని అవసరమైతే తప్ప ఇండ్లలో నుంచి బయటికి రాకుండా ఉండాలని తెలియజేశారు. గ్రామాలలో ఏ సమస్య వచ్చిన ఏ సమయంలోనైనా పోలీసు సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం తెలియ జేయాలని వెంటనే పోలీసు సిబ్బంది స్పందిస్తారని అన్నా రు. అనంతరం ఉమ్మనపల్లి పంచాయతీ ఉసుల్లపల్లి ఎస్సీ కాలనీలో భారీగా వర్షపు నీరు రావడంతో ఆ కాలనీ ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవిన్యూ గ్రామసభలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: నేటి నుండి తాళ్ళూరు మండలంలో రీసర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు జరుగుతున్నవని మండల తాసిల్దార్ నాగలక్ష్మి తెలిపారు. ప్రజల హాజరై రీసర్వే యందు జరిగిన పొరపాట్లు, ఏదైనా భూ సమస్యలు విషయమై ఏవైనా ఉన్నచో దరఖాస్తులు చేసుకొనవచ్చని ఆమె అన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అండగా కూటమి పాలన



రేపల్లె, మేజర్‌న్యూస్: అభివృద్ధి సంక్షేమం ప్రధాన ఆశయంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని విసిగిపోయి కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమని ఆకాంక్షించి ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధికి బాటలు వేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలనను ఒక్కొక్కటిగా గాడిలో పెట్టుకుంటూ ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం అనిపించుకునేలాగా పాలన సాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 120 రోజులు గడుస్తుందని ఇప్పటి వరకు గత ప్రభుత్వం చేసిన అక్రమాలు అన్యాయాలు అస్తవ్యస్త పాలనను ప్రజలకు వివరిస్తూ అనేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించి అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. వైసిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తుంది గాని మీలాంటి అవినీతిపరులు ప్రశ్నిస్తే స్పందించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదన్నారు. ప్రజాక్షేత్రంలో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేక పోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని జీవితంలో నమ్మరని అన్నారు. రేపల్లె పట్టణాన్ని స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సుందరంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పట్టణాభివృద్ధిపై దృష్టి సారించారు, కాబట్టి రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారని హ్యాట్రిక్ విజయాన్ని చేకూర్చాలని తెలిపారు. మరోపక్క ఆయన సోదరులు శివప్రసాద్ ఎక్కడ రాజీ పడకుండా అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాలను గుర్తించి తన సొంత అవసరాలుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భావించి తన సొంత నిధులను ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలకు సొంత నిధులు ఖర్చు చేసిన ఘనత పవన్ కళ్యాణ్ దే అన్నారు. వరదలు, తుఫాను ప్రకృతి విపరీత్యాలు సంభవించినప్పుడు 400 పంచాయతీల ప్రజలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గమనించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వ సాయంతో పాటు తాను సొంతగా నాలుకోట్ల నిధులు అందించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జీవితాలు గడుపుతున్నారని దానికి కారణం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. అనంతరం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ మొబైల్ షాప్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంతాని మురళీధరరావు,రేపల్లె సురేష్,చెన్నుపల్లివారి పాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలి



చీమకుర్తి, మేజరన్యూస్: ప్రజలపై మోయలేని భారానికి కారణమవుతున్న ట్రూఅప్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని సీపీఎం జిల్లాకార్యదర్శి sd.హనీఫ్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.చీమకుర్తి పంగులూరి కృష్ణయ్య భవన్లో సీపీఎం మండల కమిటీ జరిగినది.ఈ సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొన్న హనీఫ్ గారు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా ప్రభుత్వాలు అమలుచేస్తున్న విద్యుత్ సంస్కరణల వల్ల ప్రయోజనం ప్రయోజనం శూన్యమన్నారు. డిస్కంల ప్రతిపాదనలపై APERC నిబంధలతో సహా సంస్కరణలను పునః సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచేది లేదని అధికారపక్షం హామీ ఇచ్చినందున డిస్కంల ప్రతిపాదనల్లో పేర్కొన్న 8,114కోట్లను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే సీపీఎం మండల 7వ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు.సీపీఎం జిల్లా నాయకులు ఎస్ కె. మాబు,కె. ఆంజనేయులు, పమిడి వెంకటరావు, కాలం సుబ్బరావు లు పాల్గొని మాట్లాడారు.మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కె. చిన్నపరెడ్డి, టి.రామారావు, బి.శ్రీనివాసరావు, పి.సురేష్ కె. వెంకటేశ్వర్లు, ఎస్.ఆదినారాయణ, బి.ఓబులేసు, బి.వీరాంజనేయులు, కె.శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలను స్మరించుకోవాలి: ఎస్ఐ సుధాకర్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పోలీసుల త్యాగాలు కొత్తపట్నం అక్టోబర్ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులు త్యాగాలు మరువలేని మని కొత్తపట్నం ఎస్సై సుధాకర్ సోమవారం పోలీసు అమరవీరుల స్మారక దినోత్స వాలు తేదీ 21 అక్టోబర్ 2024 నుండి 31 అక్టోబర్ 2024 జరుగు ఉత్సవాల్లో భాగంగా కొత్తపట్నంలో స్థానిక పోలీసులు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతాజీ ట్రూప్ విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అమరవీరులు పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ పట్టణములో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కొత్తపట్నం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వి. సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ కే. పాండురంగారావు, ప్రకాశం జిల్లా భారత్ స్కౌట్స్ ఏగైడ్స్ డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది వి. రంగారావు తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు మాట్లాడుతూ దేశానికి పోలీసులు చేస్తున్న ప్రశంసనీయమని, విద్యార్థులు ప్రజలందరూ కూడా వారికి సహకరించి శాంతి భద్రతలు కాపాడటంలో తమ వంతు సహాయం చేయాలని, ఇది ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు. అమర వీరులైన పోలీసుల్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు నడవాలన్నారు.

## బాపట్ల రైతు బజార్ ముస్తాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆరేళ్లుగా ఆలనా పాలనా లేకుండా మూలనపడి మూలుగుతున్న బాపట్ల రైతు బజారుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ప్రారంభోత్సవం చేసుకున్న ఈ రైతు బజార్ తిరిగి మళ్లీ తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభానికి సిద్ధమైంది. 2019 ఫిబ్రవరి 9వ తేదీన అప్పటి శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ సారథ్యంలో ఈ రైతు బజార్ ను ఏర్పాటు చేశారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాటైన ఈ రైతు బజార్ లో 46 షాపులను ఏర్పాటు చేశారు. అప్పట్లో 60 లక్షల రూపాయల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నిధులతో ఈ రైతు బజార్ నిర్మాణాన్ని చేపట్టారు. అప్పట్లో అట్టహాసంగా ప్రారంభోత్సవం జరిగిన ఈ రైతు బజార్ ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో మూలన పడిపోయింది. బాపట్ల పట్టణ నడిబొడ్డున కోట్లాది రూపాయల విలువచేసే ఈ రైతు బజార్ ను పూర్తిగా వదిలేశారు.కాలయాపనతోనే ఐదేళ్లు గడిచిపోయింది. దీని గురించి స్పందించే వారే కరవయ్యారు. గిట్టుబాటు ధరలతో రైతులు మాత్రమే క్రయవిక్రయాలు జరిపేలా ఈ రైతు బజార్ ను తీర్చిదిద్దారు. రైతు బజార్ ద్వారా రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేశారు. రైతుల ఉత్పత్తులను నేరుగా విక్రయించేలా చర్యలు తీసుకున్నారు. అన్ని సవ్యంగానే ఉన్నప్పటికీ ఆ తర్వాత తెలుగుదేశం అధికారం కోల్పోవడంతో దీని మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీని మీద దృష్టి సారించింది. ఐదేళ్ల విరామం అనంతరం ఆరో సంవత్సరంలో రైతు బజార్ తిరిగి ప్రారంభం కాబోతోంది. ఈనెల 22వ తేదీన బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఈ రైతుబజార్ ను ప్రారంభించనున్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా




చీమకుర్తి, మేజరన్యూస్: మునిసిపల్ కార్మికులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఆపాలని,సమ్మె ఒప్పందాలు అమలుచేయాలని,పనిలోనుంచి ఆపిన మార్కాపురంలో ఇంజనీరింగ్ కార్మికులను, గిద్దలూరులో కోవిడ్ కార్మికులను విధుల్లోకి వెంటనే తీసుకోవాలని సీఐటీయు నాయకులు పూసపాటి వెంకట్రావు డిమాండ్ చేశారు. మునిసిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ చీమకుర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగినది.ఈ ధర్నాలో యూనియన్ పట్టణ అధ్యక్షకార్యదర్శులు పి. ఏడుకొం డలు, పి. పద్మ పట్టణ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ అమర వీరుల దినోత్సవం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఫస్ట్ ఎస్‌పి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ అమర వీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దర్శి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అమర వీరుల దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌లు అమర వీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించారు. స్థానిక పోలీస్ స్టేష న్ వద్ద నుండి డి.ఎస్.పి కార్యాల యం వరకు అక్కడ నుండి గడియారం స్థంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. దర్శి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, దర్శి, త్రిపురాంతకం సిఐలు వై.రామారావు, హసన్, దర్శి, పొదిలి, టి.వి.పల్లి, కె.కె.మిట్ల, త్రిపురాంతకం, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు ఎస్ఐలు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఎన్‌జిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.